


జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో నిర్మాణ పనులు

# సత్వరమే పూర్తి చేయాలి

2

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 5 డిసెంబర్ 2024 పేజీలు 8



# వందేళ్ళ చరిత్రకు నిలువుటద్దం

అమరావతి ప్రతినిధి, మేజర్ న్యూస్ : వందేళ్ళ పూర్తయిన శ్రీ గంగా పర్వత వర్ధనీ సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి ఆలయం బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని సత్యనారాయణపురం అగ్రహారం రెండవ వీధిలో ఉంది. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ప్రాథమిక విద్య, ఉన్నత విద్య బాపట్లలో అభ్యసించారు.శ్రీ విఘ్నేశ్వరుడు, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ రామ లింగేశ్వర స్వామి, పర్వత వర్ధనీ దేవి, శ్రీ కాలభైరవ స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి తదితర దేవతా మూర్తుల విగ్రహాలు ఉన్నాయి. కార్తీక మాసంలో విశేషమైన కార్యక్రమాలు నిర్వహిస్తారు. శివరాత్రి పర్వదినం నాడు కూడా విశేషంగా రామ లింగేశ్వర స్వామికి అభిషేకాలు, లింగోద్భవ కాలంలో జరిగే అభిషేకానికి భక్తులు భారీగా వస్తారు. ఈ దేవాలయానికి "ఆదూరి" వంశీయులు వంశపారంపర్య ధర్మకర్తలుగా వున్నారు. వీరిలో ఆదూరి హరి నారాయణ విశేషంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ


శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహం


శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి దివ్య లింగం

శ్రీ గంగా పర్వత వర్ధనీ సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయం

ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు

మిగతా 8లో



# వైభవంగా వీరుల తిరుణాళ్ళ

పాల్గొన్న కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు



వివరాలు 2లో

# ప్రతిగింజను కొనుగోలు చేస్తాం

- దళారుల వల్లనే రైతులకు ఈ ఇబ్బందులు
- కృష్ణాజిల్లాల్లో ధాన్యం ఆరబెట్టుకునేందుకు సైలోజ్లు ఏర్పాటు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెళ్ళ మనోహర్

మిగతా 2లో



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : ఉభయగోదావరి జిల్లాలతో పాటు కృష్ణాజిల్లాలో రానున్న ఖరీఫ్ నాటికి ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు పెద్ద ఎత్తున సైలోజ్లు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెళ్ళ మనోహర్ చెప్పారు. అవనిగడ్డ తహసీల్దార్ కార్యాలయ సమావేశపు హాలులో బుధవారం అధికారులతో సమీక్ష



# 1.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

రూ.280 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 2లో...

ఘనంగా డీవీఆర్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా

# వేపూరి ప్రమాణస్వీకారం



- భారీగా హాజరైన జన సందోహం
- హాస్పటల్ అభివృద్ధికి కృషి చేస్తాను
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్: దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా వేపూరి నాగేశ్వరరావు కమిటీ మెంబర్లతో కలిసి కూటమి నాయకుల సమక్షంలో 2

(మొదటిపేజీ తరువాయి)



## వైభవంగా వీరుల తిరుణాళ్ళ

**పామర్రు డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆహ్వానం మేరకు పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో జరిగిన వీరుల తిరునాళ్ళు కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. వినుకొండ శాసనసభ్యులు జి.వి ఆంజనేయులు, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నజీర్ అహ్మద్ తదితరులతో కలసి కుమార్ రాజా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుణాళ్ళ విశిష్టతను, ఆనాటి పల్నాడు విశేషాలను గూర్చి ఆయన తెలుసుకున్నారు. ఆనాటి పల్నాటి వీరులు వాడిన ఆయుధాలను ప్రత్యేకంగా తిలకించి వాటిని ఆనాటి నుండి కాపాడుకుంటూ వస్తున్న ఆయా వంశస్థులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు.

## 1.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం కలెక్టరేట్ మీకోసం మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్, అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో ధాన్యం సేకరణ, రైతుల సమస్యలపై సమీక్షించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వాతావరణ మార్పుల వల్ల ధాన్యం సేకరణకు సంబంధించి రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయన్నారు జిల్లాలో ఈ ఏడాది ధాన్యం దిగుబడి అంచనా 9.79 లక్షల మెట్రిక్ టన్నులు కాగా దీనిలో స్థానిక వినియోగం పోను సుమారు 5.50 లక్షల ఎంటి. దాన్యం సేకరణకు యంత్రాంగాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది నవంబర్ నెలలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేదని, అయితే ఈ నవంబర్లో 1.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని, కారణం మెషిన్ కటింగ్ వల్ల లోడింగ్, అన్ లోడింగ్, ఒకేసారి ధాన్యం రావడం మిల్లుల వద్ద రద్దీ ఏర్పడడం, తేమ శాతం లో గందరగోళ పరిస్థితులు వల్ల సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు. దీనిపై మిల్లర్లతో ఈరోజు సమావేశం ఏర్పాటు చేసి వారికి సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. దీన్ని అధ్యయనం చేసి ఎంత స్టాక్ ఉన్నాయి, ఇంకా ఎంత పరిమాణం తీసుకోవచ్చు మిల్లర్లు లెక్కించుకుని రైతుల వద్ద నుండి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పినట్లు మంత్రి తెలిపారు. నిబంధనల మేరకు తేమశాతం 17 కాగా, దీనికి 5 శాతం ఎక్కువగా ఉన్న దాన్యం సేకరించాలని, రైతులకు మద్దతు ధరలు తగ్గించకూడదని మిల్లర్లకు సూచించినట్లు మంత్రి తెలిపారు. మరోవైపు దళారులపై చర్యలు తీసుకోవాలని చెప్పామన్నారు. గతంలో ధాన్యం విక్రయించిన రైతుకు చెల్లింపులు రెండు నెలల జాప్యం జరిగేదని, అయితే తమ ప్రభుత్వం 48 గంటల్లో రైతులకు చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రైతులకు 280 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.ధాన్యం సేకరణ ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లాలో ఇప్పటికే రెండుసార్లు పర్యటించారని, ఈరోజు అవనిగడ్డ ప్రాంతంలో పర్యటించి రైతులు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తున్నరని తెలిపారు.తొలుత సమావేశంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ధాన్యం సేకరణలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు మిల్లర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రతిగింజను కొనుగోలు చేస్తాం



(మొదటిపేజీ తరువాయి)

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెళ్ళ మనోహర్ మాట్లాడుతూ ధాన్యాలను ఆరబెట్టేందుకు డ్రయర్స్ ఎక్కువుగా లేనందున రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వచ్చే ఖరీఫ్ నాటికి కృష్ణాజిల్లాలో ధాన్యంను ఆరబెట్టుకునేందుకు భారీస్థాయిలో సైలోజ్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 9.91లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించగా వాటికి సంబంధించి రూ.2,280 కోట్లు సొమ్ముని రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలకు జమచేసినట్టు చెప్పారు. వీటిలో రూ.రూ.2,067 కోట్లు 24 గంటల్లోనే వేశామన్నారు. కృష్ణాజిల్లాలో 9లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యం పెట్టుకో గా రెండు రోజుల్లో 1.80 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించామన్నారు. వాతావరణం వల్ల ఒకేసారి రైతులు యంత్రాలతో నూర్పిళ్ళు చేయడం వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు తలెత్తాయని చెప్పారు. రహదారుల వెంట రైతులు ముఖ్యంగా మహిళలు ధాన్యంను అరబెట్టుకోవడం తనకు భాధకలిగించిందన్నారు. దళారుల వల్లనే రైతులు నష్టపోయారని ఇకముందు అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధాన్యం నిల్వలను గురువారం లోగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమం ప్రారంభించామని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర



వ్యాప్తంగా 1.55 కోట్లు దీపం కనెక్షన్లు ఉండగా, 82 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. మార్చి 31 వరకూ సమయం ఉన్నా ముందు వీటిని అందించామని చెప్పారు. కృష్ణాజిల్లాలో 9.91లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యం పెట్టుకోగా మూడు రోజుల క్రితం రెండు రోజుల్లో 1.80లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ చేశామన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు 7337359375 నెంబర్ ను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఈ వాట్సాప్ నెంబర్ కు హాయ్ అని మెసేజ్ పెడితే ఆర్టిఫిసియల్ ఇంటిలిజెంట్ ద్వారా రైతులకు సులభమైన పద్దతులో సమాచారం అందిస్తారని చెప్పారు. ఈ సమావేశం కు అధ్యక్షత వహించిన శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోక పోవడం వల్లనే ధాన్యం సేకరణ సమస్య తలెత్తిందని తెలిపారు. మంత్రి పర్యటనతో రైతుల సమస్యలు తీరి పోతాయని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె స్వాతి, డిఎస్వో పార్వతి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ పద్మజా రాణి, జనసేన నాయకులు మండలి రాజేష్, మండలి వెంకట్రామ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలి

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్స్ నిర్మాణ పనులు, మరమ్మత్తు పనులు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించి తాగునీటి పథకాల మరమ్మత్తు పనులు, అంగన్వాడీ టాయిలెట్ నిర్మాణాలు, మరమ్మత్తు పనులు, సి ఎస్ ఆర్, ఎంపీ లాడ్స్, జిల్లా మినరల్ ఫండ్ నిధులతో చేపట్టిన పనుల పురోగతి మండల వారీగా సమీక్షించారు.అంగన్వాడీలలో కొత్త టాయిలెట్ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తులు, గతంలో సగంలో వదిలేసిన టాయిలెట్ ల నిర్మాణం పూర్తి చేసే పనులు ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవరాల్ గా ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ చేపట్టిన పనులు 25 శాతం కూడా పూర్తి



చేయకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ చేపట్టిన పనుల పురోగతి సాధించేవరకు ప్రతి వారం ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ లతో సహా పనుల పురోగతిపై సమీక్షిస్తామన్నారు. జల జీవన్ మిషన్ పనులు పూర్తి కాకపోవడానికి, పనులు చేపట్టుటకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడానికి అధికారులే కారణమని, కాంట్రాక్టర్లను బిల్లుల కోసం తిప్పుకుంటారని, పనులలో సీరియస్నెస్ ఉండడం లేదని అన్నారు. నాన్ స్టార్టెడ్ పనులు వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజ్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ, ఏ ఈ లు, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, సిపిఓ గణేష్ కృష్ణ, ఏపీ స్టేట్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఈఈ రాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డీవీఆర్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా వేపూరి ప్రమాణస్వీకారం



(మొదటిపేజీ తరువాయి)

బుధవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ,జనసేన నియోజకవర్గ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, బీజేపీ జిల్లా నాయకులు రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఎన్నికైన వేపూరి నాగేశ్వరావు మాట్లాడుతూ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి స్థానిక కూటమినేతలతో కలిసి నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులను ఏకతాటిపై నడిపిస్తూ ఉద్యోగులు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి నడుం బిగించి పనిచేస్తానని పేర్కొన్నారు దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ ను వంద పడకల హాస్పటల్ గా స్థానిక నాయకుల అండదండలతో అభివృద్ధి చేసే వరకు కృషి చేస్తానని పేర్కొన్నారు ముఖ్య అతిథులుగా హాజరైన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దేవినేని వెంకటరమణ హాస్పిటల్ రూపురేఖలు లేకుండా పోయాయని లేని వంద పడకల హాస్పిటల్ ను పేపర్లపై సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు గత



తెలుగుదేశం ప్రభుత్వంలో నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి చెందిందని గత ఐదు సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు జనసేన నియోజకవర్గ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ జన సైనికులకు కూటమి ప్రభుత్వం తగిన ప్రాధాన్యతన ఇస్తున్న తీరుకు తాము ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నట్లుగా పేర్కొన్నారు జనసైనికులు అభివృద్ధిలో భాగస్వాములై ముందుకు సాగాలని కూటమి ప్రభుత్వంలో తమ భాగస్వామ్యాన్ని బలపరచలని పేర్కొన్నారు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మాట్లాడుతూ అభివృద్ధి కమిటీ లో బిజెపికి ప్రాధాన్యతను ఇచ్చినందుకు కమిటీ చైర్మన్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు అలాగే ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కొరకు బిజెపి పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు ఈ సభా కార్యక్రమానికి సహాధ్యక్షులుగా వ్యవహరించిన తెదేపా సీనియర్ నాయకులు కోటా వీరబాబు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు కలిపి సభను ముగించారు ఈ కార్యక్రమంలో నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ రమణ బాబు,తెదేపా, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు

# ఆదానీ అవినీతిపై మౌనమేల... కూటమి నేతలు నోరు విప్పాలి...



**పామర్రు డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** ఆదానీ అక్రమ వ్యవహారంపై దేశం నలుమూలల వ్యతిరేకత వ్యక్తం అవుతుండగా మన రాష్ట్రంలో కూటమి నేతలు మౌనం వహించటం ఏమిటని పామర్రు మాజీ ఎమ్మెల్యే డి.వై.దాస్ ప్రశ్నించారు. ఆదానీ ముడుపుల వ్యవహారంలో మాజీ సీఎం జగన్ ఒక్కరిపైనే విమర్శలు చేసి సరిపెట్టుకోవడం సమంజసంగా లేదని ఆరోపించారు. అదానీ విధానంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోరు విప్పాలన్నారు. లేదంటే భవిష్యత్తు వారిని క్షమించదన్నారు. గతంలోనూ ఇలాంటి మెతక వైఖరి అవలంబించి బిజెపి కి దాసోహం అవడం వలనే 2019లో అధికారానికి దూరమయ్యారన్నారు. విద్యుత్తు కొనుగోళ్లు విషయంలో 1750 కోట్లు ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు వ్యక్తమౌతుండగా ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయిందన్నారు. ఆదానీపై అమెరికాలో కేసు నమోదు కావడం ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరు ప్రస్తావనకు రావడం ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. ఈ విషయం లో జగన్ పై ఆరోపణలు చేసిన కూటమి నేతలు అదానీ విషయంలో నోరు మెదపకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిళా రెడ్డి ఒకపక్కఆదానీ, జగన్ వ్యాపార సంబంధాన్ని ఎండ కడుతుండగా అధికార కూటమినేతలు పెదవి విప్పడం ప్పక పోవడం వల్ల ప్రజల్లో పలు ప్రశ్నలకు దారితీస్తుందన్నారు. సెకీ వేలంలో 2.14 పైసలు గరిష్టంగా యూనిట్ ధర ఉండగా మన రాష్ట్రం 2. 49 పైసలకు కొనుగోలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే అన్నారు. ముడుపులు ముట్టడమే ఇందుకు కారణంగా పిసిసి అధ్యక్షురాలు షర్మిళా రెడ్డి ఆరోపించిందన్నారు. ఈ మేరకు తమ పార్టీ నేతలు ఇప్పటికే గవర్నర్ కు ఓ లేఖ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. కాని ఈ విషయంలో ఆదానీకి వ్యతిరేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయవేత్త చంద్రబాబు నాయుడు మౌనం వహించడాన్ని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అదానీకి బిజెపితో ఉన్న మైత్రినే ఇందుకు కారణంగా జనం అనుమానిస్తున్నారన్నారు. ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యం గా ఉన్న టీడీపీ, జనసేన పార్టీలు ఆదానీ కి వ్యతిరేకంగా నోరు విప్పడంలేదనే అపవాదును ఆ రెండు పార్టీలు మూట కట్టుకుంటున్నాయన్నారు. ఆదానీ తో పాటు జగన్ వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఈ విషయంలో జగన్ ఒకరినే కాకుండా అదానీని కూడా వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాంటి ధోరణి కూటమి పార్టీలకు లేకపోవడం గమనార్హమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే కూటమి పార్టీలు తమ మనుగడకే ప్రాధాన్యతనిస్తున్నాయనే ధోరణి ఈ సందర్భంగా తేటతెల్లమయిందన్నారు. బిజెపితో స్నేహబంధం ఉన్న ఆదానీని ఒక్క మాట అనడానికి కూడా టీడీపీ, జనసేన నేతలు సాహసించలేకపోతున్నారన్నారు. బిజెపి 2014 నుంచి ఆంధ్ర రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్న టీడీపీ, జనసేన పార్టీలు మన రాష్ట్రానికి ఏమి సాధించాయో చెప్పాలన్నారు. విభజన తర్వాత ఇప్పటికీ మూడు పర్యాయాలు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి రాష్ట్రానికి ఏమి చేసిందో వివరించాలన్నారు. అలాంటి పార్టీతో అంటకాగుతూ ఈ రెండు పార్టీలు రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నాయనే అభిప్రాయం ప్రజల్లో నిగూఢంగా ఉందన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి తగిన రీతిలో కేంద్రం సాయం చేయలేదన్నారు. ప్రత్యేక హోదా అంశాన్ని గాలికి వదిలేశారన్నారు. రైల్వే జోన్ ఊసే లేకుండా పోయిందన్నారు. పైగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తెగ నమ్మడానికి సిద్ధమయ్యారన్నారు. ఇలాంటి వైఖరితో ఉన్న బిజెపికి టీడీపీ, జనసేన పార్టీలు ఎలా మద్దతు పార్టీలుగా ఉంటున్నాయో అర్థం కావడం లేదన్నారు. తాజాగా ఆదానీ విషయంలోనూ ఈ పార్టీల వైఖరి అదేవిధంగా ఉందన్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు అదానీ వ్యవహారంపై నోరు విప్పాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మన దేశం పరువు తీసిన ఈ పెద్ద మనిషిని నిలదీయాలని ప్రజలు కోరుతున్నారనే వాస్తవ పరిస్థితిని కూటమి నేతలు ఇప్పటికైనా గ్రహించి తప్పును తప్పుగా చూడాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే డి వై దాసు కోరారు.

# డాక్టర్ శ్రీహరిరావు హత్యకేసులో తమకు ఎలాంటి సంబంధం లేదు



**అక్రమాలు గురించి మాట్లాడుతుంటే తప్పుడు వార్తలు రాయిస్తున్నారు**

**విచారణను వేగవంతం చేసి నిజాలు నిగ్గు తేల్చండి**

**ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ డైవర్షన్ రాజకీయాలపై మాజీ ఎమ్మెల్యే సింహాద్రి ఆగ్రహం**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** డాక్టర్ శ్రీహరిరావు హత్యకేసులో తనకు గానీ, తన మిత్రులకు గానీ ఎలాంటి ప్రమేయం లేదని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనాడులో వచ్చిన డాక్టర్ శ్రీహరిరావు హత్యలో తనకు తన మిత్రుడికి సంబంధం ఉన్నట్టు వచ్చిన వార్తను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నించినందుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తనపై పత్రికల్లో నిరాధార వార్తలు రాయిస్తూ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని సింహాద్రి ఆగ్రహం వ్యక్తం చేవారు. డాక్టర్ శ్రీహరిరావు తనకు బిజినెస్ పార్టనర్ అని ఆయనతో తనకెంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పారు. హత్య జరిగినపుడు తన అనుచరులతో వెళ్ళి సాక్ష్యాలు తారుమారు. చేసినట్టు వచ్చిన వార్తతో నిజం లేదన్నారు. గుండెజబ్బుతో చనిపోయాడని ల్యాబ్ టెక్నీషియన్ ఒకతను ఫోన్చేసి చెబితే జ్యోతీరావుపూలే వర్ధంతి కార్యక్రమం కోసం కార్యాలయంలో ఉన్న తాను ఆఫీసు నుంచి కొంతమందితో కలసి వెళ్ళామన్నారు. కిటికీలో నుంచి చూసిన తరువాత హత్యగా భావించి అక్కడకు ఎవరినీ వెళ్ళనీయలేదన్నారు. ఆ సమయంలో హాస్పటల్ సిబ్బంది. కుటుంబ సభ్యులు ఉన్నట్టు చెప్పారు.

నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కను సన్నల్లో జరుగుతున్న ఇసుక దోపిడీ, అక్రమ బియ్యం రవాణా, మట్టి అమ్మకాలు అవినీతి అక్రమాలపై మాట్లాడుతున్నందుకు ఈనాడుని అడ్డం పెట్టుకుని పచ్చి అబద్ధాలు రాయిస్తున్నారని సింహాద్రి చెప్పారు. గతంలో పవన కళ్యాణ్ అవనిగడ్డ వచ్చినపుడు శ్రీహరిరావు హత్య కేసు గురించి ప్రస్తావించిన సమయంలోనూ, ఈకేసుని సీబీసీఐడీకి ఇచ్చినపుడు తాను స్వాగతించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వమేనని, సీఐడీ దర్యాప్తుకు ఇచ్చిన ఈ కేసుని వీలైనంత త్వరగా నిజాలు నిగ్గు తేల్చాలని రమేష్బాబు డిమాండ్ చేశారు. తాము హత్యారాజకీయాలకు దూరమని గతంలో నియోజకవర్గంలో జరిగిన పలు హత్యలకు సంబంధించి ఇరు వర్గాలతో మాట్లాడి రాజీచేయించినట్టు చెప్పారు. కన్నా జనార్ధనరావు, అడ్వకేట్ తూమాటి రంగనాధ్న చంపిందెవరో, చంపించిందెవరో అందరికీ తెలుసన్నారు. చంపినవారు చంపించుకున్నవారు ఇప్పుడు ఎవరి దొడ్లో ఉన్నారో వేరే చెప్పనక్కర్లేదని సింహాద్రి రమేష్ బాబు అన్నారు.

**ఎమ్మెల్యే తనయుడు ఏ హోదాలో ప్రారంభోత్సవాలు చేస్తున్నారు?**

తాను ఎమ్మెల్యే ఉన్నపుడు మిత్రుడు, ఏఎంసీ ఛైర్మన్గా ఉన్న కడవకొల్లు నరసింహారావు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు విమర్శలు చేసిన బుద్ధప్రసాద్ తన కుమారుడు మండలి వెంకట్రామ్ కు కనీసం పార్టీలో ఎలాంటి పదవి లేకపోయినా ప్రారంభోత్సవాలు ఎలా చేస్తున్నారని సింహాద్రి రమేష్ఎ బాబు ఎద్దేవా చేశారు ఆరోజు షాడో ఎమ్మెల్యే అని ఎద్దేవా చేసిన బుద్ధప్రసాద్ అన్నీ తానై ప్రజాప్రతినిధులను ప్రక్కన పెట్టి పెత్తనం చెలాయిస్తుంటే ఎమ్మెల్యే ఎందుకు మాట్లాడరని సింహాద్రి ప్రశ్నించారు.

**రైతుల ఆందోళనను దారి మళ్ళించేందుకే..**

వర్షాలకు పంట దెబ్బతినడం, పండించిన పలు ధాన్యం రకాలను కొనకపోవడంతో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్న తరుణంలో ఈ సమస్యను ప్రక్కదారి పట్టించేందుకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని సింహాద్రి రమేష్ఫ బాబు విమర్శించారు. దివి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ ఎవరి హయాంలో హత్యలు, గొడవలు జరిగాయో క్రైం డేటా పరిశీలిస్తే తెలుస్తుందన్నారు. రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా, నియోజకవర్గ సమస్యలను గాలికొదిలేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఫొటోలకు పాలాభిషేకం చేయించుకుని ఆనంద పడటం సరికాదన్నారు. శ్రీహరిరావు హత్యలో సింహాద్రికి కానీ, తనకు కానీ ఎలాంటి ప్రమేయం లేదని, నిజాలు నిగ్గుతేల్చమని తాము ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ. పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీరా బాషా. ఎంపీటీసీ తోట గణేష్, పార్టీ నాయకులు గాజుల జయగోపాల్. తుంగల అంకారావు, చింతలపూడి బాలు పాల్గొన్నారు.



## నిమ్మల బావిని ఆదునీకరించాలి

**నందిగామ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** పట్టణ శివారు అనాసాగరం గ్రామంలో పాడైన నిమ్మల బావిని ఆదునీకరించాలని గ్రామ సిపిఎం నాయకులు కరి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనాసాగరం గ్రామంలో దశాబ్దాల తరబడి వాడుకలో ఉన్న నిమ్మల బావిని అధికారులు పట్టించుకోకపోవడం నిరుపయోగంగా మారింది. పిచ్చి కంప పెరిగి చెత్త, చెదారం, పాటి మట్టితో బావి పూడుకుపోయింది. గతంలో ఈ బావి వద్ద నే ప్రజలు తాగునీటి వాడుకోవడం తో ఎంతో మంది దాహార్తి తీర్చింది. జాతీయ రహదారి పక్కన బావి వుండటంతో పాదచారులతో పాటు దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణీకులకు కూడా దాహార్తి తీర్చింది. అనాసాగరం గ్రామంలో ఏ కార్యక్రమం జరిగిన ఈ బావి ప్రజలకు ఉపయోగపడింది. పెళ్లి లు, వివాహం, వీరుల కొలువు, కర్మకాండలకు స్థానాలు చేయటానికి నిమ్మల బావి ఎంతో ఉపయ్హెగపడేదని సిపిఎం నాయకులు కరి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నిమ్మల బావిని బాగు చేయాలని నిరసన తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి నిమ్మల బావిని పూర్తిగా ఆదునీకరించాలని గ్రామ పెద్ద లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామ నాయకులు కర్రి నాగేశ్వరరావు, బాబు పలువురు పాల్గొన్నారు.

## కొణిజేటి రోశయ్యకు నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం



**నందిగామ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:**కొణిజేటి రోశయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నందిగామ ఆధ్వర్యంలో సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో నందిగామ గాంధీ సెంటర్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ చిన్న వయసులోనే రాజకీయాల్లో ప్రవేశించి తనదైన ముద్ర వేసుకొని అంచెలంచెలుగా ఎదిగి గ్రామ స్థాయి నుంచి ఆర్థిక శాఖా మంత్రి స్థాయికి,ముఖ్యమంత్రి స్థాయికి, గవర్నర్ స్థాయికి అత్యున్నత పదవులు పొందిన మహామనిషి కొణిజేటి రోశయ్య అని అన్నారుఆయన రాజకీయాల్లో బహుముఖ ప్రజ్ఞ చూపించి, విలువలతో అందరి మన్ననలు పొందారని, ఉమ్మడి తెలుగు రాష్ట్ర రాజకీయాలను తనదైన శైలిలో నడిపించిన ఘనాపాటి రోశయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పబ్బతిజనార్ధనరావు, పులిపాటి వెంకటేశ్వరరావు,నకరికంటి నరేష్ కుమార్, కొత్తూరు రవి,పులిపాటి సత్యనారాయణ, అడ్డగిరి కృష్ణమూర్తి, శనిశెట్టి కృష్ణ,చిలకల శ్రీను, చవట అరవింద్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల గానం అజరామరం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గాన సామ్రాట్ ఘంటసాల గానం అజరామరం అని ప్రపంచ దేశాలు సైతం ఆయనను గుర్తించి జయంతి ఉత్సవాల నిర్వహించటం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు ఘంటసాల 102 వ జయంతి వేడుకలు బుధవారం సాయంత్రం స్థానిక నవ జీవన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరిగాయి. కొండవీటి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం న్యాయవాది రామిశెట్టి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఘంటసాల జీవిత విశేషాలను సోదాహరణంగా వివరించారు జర్నలిస్టు జి సూర్యనారాయణ మినీ కవితల రూపంలో ఘంటసాల విశిష్టతను వివరించారు గాయకులు కే చంద్రశేఖర రావు టీవీ పాండురంగారావు కె యూరి గగారిన్ డి ఉమామహేశ్వరరావు తదితరులు ఘంటసాల గీతాలను ఆలపించి ఆహుతులను ఆకట్టుకున్నారు తొలత బడే లత స్వాగతం పలికారు

## రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోండి



**రెడ్డిగూడెం, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** కలెక్టర్ ఆదేశములపై తిరువూరు డివిజన్, రెడ్డిగూడెం మండలంలో డిసెంబర్ 06.2024 నుండి డిసెంబర్ 21.2024 వరకు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రెవిన్యూ సదస్సులు ప్రతి గ్రామ సచివలయములలో జరుగుతాయి అని తహసిల్దార్ జె సుశీల దేవి తెలిపారు. ఈ సదస్సులు 6న ముచ్చునపల్లి, 7న మద్దుల పర్వ, 10న అన్నేరావుపేట, 11న కూనపరాజుపర్వ, 12న రెడ్డిగూడెం, 13న రంగాపురం, 17వ తారీఖున నరుకుళ్ళపాడు, 18న నాగులూరు, 19న పాత నాగులూరు, 20న కుదప, 21న రుద్రవరం గ్రామాలలో జరుగుతాయని అన్నారు. ఈ సదస్సులో రెవిన్యూ, ఫారెస్ట్, వ్యవసాయ శాఖ, పోలీసు, ఇండోమెంట్. వక్ఫ్ బోర్డ్,మెడికల్, సబ్-రిజిస్ట్రేషన్ శాఖ లవారు హాజరు అగుదురు,కనుక భూ సంబంధ సమస్యలు ఉన్న రైతులు తగు ఆధారములతో దరఖాస్తులు రెవెన్యూ సదస్సులలో దాఖలు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని చల్లపల్లి సిఐ కె. ఈశ్వరరావు సూచించారు. శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులచే సేఫ్ ఇండియా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, డిజిటల్ అరెస్టుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వీటిపై అవగాహన కలిగించాలని సూచించారు. 18 సం.లు నిండిన మేజర్లు మాత్రమే లైసెన్సులు పొంది వాహనాలు నడపాలని తెలిపారు. విద్యార్థులకు నాసా కిట్స్ అందజేసి ప్రాజెక్టు విన్ అవ్వాలని ప్రోత్సహించారు. తొలుత సి ఐ ఈశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ డి.సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అజాతశత్రువు మాజీ ముఖ్యమంత్రి రోశయ్య



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివం గత ముఖ్యమంత్రిగా పని చేసిన కొణిజేటి రోశయ్య అన్ని వర్గాల వారితో అనుకూ లంగా అజాతశత్రువుగా పేరొందారని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కొనియాడారు. రోశయ్య నాల్గవ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పోలీస్ స్టేషన్ సమీపంలో గల రోశయ్య విగ్రహానికి పూలమాలు లేసి ఘన నివాళులర్పించారు. మాట్లాడారు అవనిగడ్డ మాజీ ఉప సర్పంచ్ ఆర్యవైశ్య జిల్లా నాయకులు ఘంటసాల రాజ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆచార్య ఎన్జీరంగా శిష్యుడిగా రాజకీయ ప్రస్థానం చేసిన కాంగ్రెస్ నేత రోశయ్య రాజకీయ భీష్మాచార్యుడు, అజాతశత్రువు రాష్ట్రం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల ప్రకారం రాష్ట్రానికి 15వ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారన్నారు రాష్ట్ర రాజకీయాల్లో రోశయ్యది చెరగడం రాష్ట్ర అసెంబ్లీలో 15 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డ్ బహుముఖ ప్రజ్ఞశాలిగా గుర్తింపు పొందాలన్నారు రోశయ్య ఆర్థిక మంత్రిగా ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్గా, కర్ణాటక గవర్నర్గా అదనపు బాధ్యతలు నిర్వహించాలన్నారు రాజకీయాల్లో 60 సంవత్సరాల పాటు వెలుగొందిన మహోన్నత వ్యక్తి రోశయ్య అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు, మాజీ జెడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య నేతలు దేసు జగన్ మోహన్ రావు, మునగాల బాలకృష్ణా రావు ఆర్యవైశ్య నేతలు యువత రోశయ్య అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రోశయ్యకు ఘన నివాళులర్పించారు.

## మైనర్ బాలికను మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** మైనర్ బాలికను నమ్మించి మాయమాటలు చెప్పి గర్భవతిని చేసిన వ్యక్తిపై బంటుమిల్లి పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామానికి చెందిన దరిసే వెంకటేశ్వరస్వామి(23) మైనర్ బాలికతో (16)ఏడాది క్రితం పరిచయం అయింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా లోబర్చుకుని తల్లిని చేశాడు. మంగళవారం మైనర్ బాలిక ఆడపిల్లను జన్మనిచ్చింది. అయితే పెళ్లికి నిరాకరించడంతో మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు.

# లంక గ్రామాలలో పశువుల ఆశ్రయ నిర్మాణాలు ఆవశ్యకం

### జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రాబోవు ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు జిల్లాలోని లంక గ్రామాలలో పశువుల ఆశ్రయ నిర్మాణాలు ఆవశ్యకమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్ర హోం మంత్రికి వివరించారు. బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వారి క్యాంప్ కార్యాలయం నుండి విపత్తుల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు.జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సలహాలు, సూచనలు, సమస్యలు తెలియజేయాలని రాష్ట్ర హోం మంత్రి జిల్లా కలెక్టర్లకు సూచించగా, కృష్ణా జిల్లాకు సంబంధించిన పరిస్థితులను కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతికూల వాతావరణం సమయంలో జిల్లా పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రజలు ముందుకు రాలేదన్నారు.దీనికి ముఖ్య కారణాన్ని కలెక్టర్ వివరిస్తూ ఆయా గ్రామాలలోని ప్రజలు పశువులను కలిగి ఉండటం, ఆ సమయంలో వాటిని వదిలి వస్తే ఎమైపోతాయోనన్న ఆందోళనతో సురక్షిత ప్రాంతాలకు వారు రావడం లేదని తెలిపారు.ఈ నేపథ్యంలో వారి పశువుల కోసం పశువుల ఆశ్రయాలు (క్యాటిల్ షెల్టర్స్) నిర్మిస్తే ఆ భరోసాతో ప్రజలు ముందుకు వస్తారని తెలిపారు.అదేవిధంగా విపత్తుల సమయంలో ఉపయోగపడే లైఫ్ జాకెట్లు, తాళ్ళు (రోప్స్), లైఫ్ బాయ్స్, లైట్లు తదితర కనీస ఉపకరణలు కలిగి ఉంటే ఆ సమయంలో అధికారులకు ఎంతో ఉపయోగపడతాయని, అలాగే వాటిని భద్రపరుచుకునేందుకు ఒక గోడౌన్ సైతం నిర్మిస్తే బాగుంటుందన్నారు. జిల్లాల పునర్విభజనకు ముందు జిల్లాలో విపత్తు నిర్వహణకు సంబంధించిన జిల్లా మేనేజర్ పోస్ట్ ఒకటి ఉండేదని, అయితే జిల్లాల విభజన అనంతరం అది కొత్తగా ఏర్పడిన ఎన్టీఆర్ జిల్లాకు కేటాయించారని, కృష్ణా జిల్లాకూ కేటాయించే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు.ఇటీవల కురిసిన అధిక వర్షాలు, సంభవించిన వరదలకు నష్టపరిహారం పొందడంలో జిల్లాలో కొంతమంది లబ్ధిదారులు మిస్ అయ్యారని, వారికి సంబంధించిన వివరాలను ఇప్పటికే సమర్పించినట్లు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.కృష్ణాజిల్లా కలెక్టర్ మంచి సూచనలు చేశారని హోంమంత్రి అభినందిస్తూ, సూచనల అమలుకు త్వరలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు కలెక్టర్తో పాటు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్లతో రెవిన్యూ మంత్రి వీడియో కాన్ఫరెన్స్



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాలో ఈనెల 6వ తేదీ నుంచి రెవిన్యూ సదస్సులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ రెవిన్యూ ముఖ్యకార్యదర్శి ఆర్పి సిసోడియ, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జయలక్ష్మి తదితరులతో కలిసి బుధవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఈనెల 6వ తేదీ నుండి 2025 జనవరి 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ప్రజల యొక్క భూ సమస్యలు, రీ సర్వే సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్నారు. జిల్లాలో రెవెన్యూ సదస్సుల సిద్ధపాటు ఏర్పాట్లపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సో వివరిస్తూ జిల్లాలో మొత్తం 495 గ్రామాలకు గాను 290 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసినట్లు, ఇందుకు సంబంధించిన గ్రామసభలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 6వ తేదీ నుంచి జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించుటకు షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు, ముందుగా రీ సర్వే జరగని గ్రామాల్లో, తదుపరి సర్వే పూర్తయిన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో సచివాలయం సిబ్బందితో రెవెన్యూ సదస్సులలో కౌంటర్లు ఏర్పాటు చేసి, భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటికి రసీదులు ఇచ్చేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, సర్వే ఏడి జోషిలా, సంబంధిత సెక్షన్ సిబ్బంది సుభాష్, నారాయణ పాల్గొన్నారు.

# నా అనుకున్న వారికి ఎప్పుడూ అండగా ఉంటా..





### ప్రమాదాల్లో మరణించిన పలువురి కుటుంబాలకు ఆత్మీయ పరామర్శ

### ప్రతి ఒక్క కుటుంబానికి పెద్ద కొడుకుగా అండగా ఉంటా

### నియోజకవర్గం వ్యాప్తంగా పరామర్శలతో బిజీ బిజీగా మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రతి కుటుంబా నికి పెద్ద కొడుకుగా అండగా ఉంటానని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల్లో, ఇతర కారణాలతో మరణించిన వారి కుటుంబాలను పరా మర్శించారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి తాను తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గం రెండో డివిజన్ టీడీపీ నాయకులు శ్రావణ లక్ష్మీ పతి, వెంకట దుర్గారావుపురంలో ఒడుగు ముసలయ్య, శారదా నగర్ లో జోనపూడి నక్షత్రమ్మ, పాండే సతీష్, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దిలి భాను ప్రకాష్, చింతా రవి, ప్రభు ఇటీవల అకాల మరణం పొందిన వారి కుటుంబాలను పరామర్శించారు. రెండో డివిజన్ కు చెందిన టీడీపీ నాయకులు బందరు పడ్డ వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు శ్రావణ లక్ష్మి పతి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



మచిలీపట్నం మం డలం పల్లె తుమ్మలపాలెంకు చెందిన తెలుగుదేశం నాయ కులు ఒడుగు మునిస్వామి కుటుంబాన్ని పరామర్శించారు. మచిలీపట్నం మండలం కోన గ్రామానికి చెందిన పెరె చంద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకట దుర్గాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం ఒడుగు ముసలయ్య కుటుంబ సభ్యులను కలిసి ఆత్మీయంగా పరామర్శించారు. శారదా నగర్ కు చెందిన జొనపూడి నక్షత్రమ్మ కుటుంబాన్ని కలిసి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. శారదా నగర్ కు చెందిన పాండే సతీష్ కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చారు. కాలేగాన్ పేట శివగంగకు చెందిన మున్నా వాసు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. శారదా నగర్ కు చెందిన మైల నాగ శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించారు. బలరాంపేటలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దీలి భాను ప్రకాష్, చింతా రావి, ప్రభు ల కుటుంబ సభ్యులను పరామర్శించి అందగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇంటికి పెద్ద కొడుకులా తొడుంటనని, ఎలాంటి కష్టం వచ్చినా నాకు కాల్ చేసి చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర ధైర్యం చెప్పారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





చందర్లపాడు, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అందంగా తీర్చిదిద్దాలని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులను ఆదేశించారు.బుధవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం బొబ్బిళ్ళపాడు గ్రామంలో రూ. 10.25 లక్షలతో అంగనవాడి భవనము మినీ -2ను ప్రారంభించారు. దీనిలో ఉపాధి హామీ నిధులు ఐదు లక్షలు, ఎన్ ఆర్ యు ఎమ్ నిధులు నాలుగు లక్షలు గ్రామపంచాయతీ నిధులు రూ. 1.25 లక్షలు వినియోగించ నున్నట్లు పేర్కొన్నారు.ఈ క్రమంలో సౌమ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు, పోషణ, నిర్వహణ ప్రగతిపైతో పాటు అంగన్‌వాడీ కేంద్రానికి లోపల, వెలుపల అందమైన రంగులు వేయించాలన్నారు. అందమైన చిత్రాలు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, వైట్‌బోర్డు, ఆటపరికరాలు, పాఠ్యపుస్తకాలు, కుర్చీలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ పనులను ఎంపీడీవోలు వేగవంతంగా చేయించాలన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య, పోషకాలతో కూడిన ఆహారం అందేలా చూడాల్సిన బాధ్యత సీడీపీవోలదే అన్నారు. కేంద్రాల్లో పండించిన ఆకు, కాయగూరలను పిల్లలు తీసుకొనే ఆహారంలో వినియోగించాలన్నారు.అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా నని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోట వీరబాబు, టీడీపీ నాయకులు మేకల సుధాకర్, వాసిరెడ్డి ప్రసాద్, ఉన్నం నరసింహారావు, బందల రామకృష్ణ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సమరసత సేవా ఫౌండేషన్ వసంత ఉత్సవం





**గన్నవరం (ఉంగుటూరు), డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** సమరసత సేవా ఫౌండేషన్ ప్రారంభించబడి ఈ నాటికి 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం ఉంగుటూరు మండలం, పొనుకుమాడు గ్రామ రామాలయంలో వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నవరం ఖండ, మండల సహ కన్వీనర్ పడమట అర్జున్ రావు మాట్లాడుతూ.. స్వర్గీయ పి.వి.ఆర్.కె ప్రసాద్ ఆలోచనలతో సమరసత సేవా ఫౌండేషన్ ఆవిర్భావం జరిగి ఈ డిసెంబర్ 2 నాటికి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరం లోకి అడుగులు వేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. 60 మంది మఠాధిపతుల ఆశీస్సులతో ధర్మ ప్రచారం చేస్తూ అడుగులు వేస్తున్న తరుణంలో ఇంతవరకు అన్ని విధాల సహాయం అందిస్తూ పనిచేస్తున్న అందరికీ సమరసత సేవ ఫౌండేషన్ తరుపున అభినందనలు తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ హరిజన, గిరిజన, మత్స్యకార వివిధ ప్రాంతాలలో 822 దేవాలయాల నిర్మాణం, నిర్వహణ చేయడం. ప్రతి ఆలయ నిర్మాణానికి టీటీడీ ద్వారా ఆర్థిక సహాయం అందించడం. బలహీన వర్గాలకు చెందిన 800 మందికి పైగా అర్చకులకు ఇప్పుడు ఈ ఆలయాలలో అర్చక స్వాములుగా సేవలందించే అవకాశం కల్పించడం. ఆలయ ప్రాంగణంలోనే 301 బాల వికాస్ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. గిరిజన మండలాల్లో, గ్రామాలలో గిరిజన చరిత్ర, వారసత్వం, సంస్కృతిని తెలియజేసే కరపత్రాలను, గిరిజన దేవతలను చిత్రీకరించిన స్టిక్కర్లను, ఇంటింటి ధర్మ ప్రచారంలో పంపిణీ చేయడం ఇవన్నీ సమరసత విజయాలుగా పేర్కొన్నారు. అనంతరం జనవరి 5 న జరగబోయే హైందవ శంఖారావం ఆహ్వాన పత్రికలు గ్రామ గ్రామాన ఆహ్వానించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జయశంకర్, గన్నవరం ఖండ ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు, ఉంగుటూరు మండల కన్వీనర్ పూడి సూర్యనారాయణ, మండల సహ కన్వీనర్ పడమట అర్జున్ రావు, కార్యకర్తలు, గ్రామ భక్తి బృందం తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి ధాన్యపు గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు భరోసా ఇచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తో కలిసి బుధవారం మంత్రి మనోహర్ పర్యటించారు. చల్లపల్లి మండలంలో జాతీయరహదారిపై ఆరబోసుకున్న ధాన్యాన్ని పరిశీలించి చల్లపల్లి.. పెదకళ్లేపల్లి రోడ్డులో హైవేపై రైతుసంఘ నేతలు, రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులెవరూ అధైర్యపడవద్దని, దళారులను ప్రోత్సహించవద్దని, ప్రభుత్వమే ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లోపే ప్రభుత్వం నుండి రైతు ఖాతాకి డబ్బులు జమచేసే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. 30-40 రోజుల్లో జరగాల్సిన ప్రక్రియ హడావుడిగా మూడు రోజుల్లో జరుగుతుండటంతో ఇబ్బందులు తలెత్తాయనీ, సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే మిల్లర్లతో మాట్లాడామనీ, రైతు ధాన్యం తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికీ, మిల్లర్లూ ఉందని తెలిపారు. అన్నిరకాల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. రైతులను ఇబ్బందిపెడితే సహించేదిలేదన్నారు. రైతుసేవా కేంద్రంలో నమోదుచేసిన తేమశాతమే ప్రామాణికమని, మిల్లర్లు ఇబ్బందులు పెడితే తెలియచేయాలనీ, వారిని బ్లాక్లో పెడతామని స్పష్టం చేశారు. ఏపీ రైతుసంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ, మిషన్ హార్వెస్టింగ్ జరుగుతున్న నేపథ్యంలో డ్రయ్యర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. రైతుసేవా కేంద్రంలో నమోదు చేస్తున్న తామ శాతానికి, రైస్ మిల్లర్ల దగ్గర తేమశాతానికి వ్యత్యాసం ఉంటోందని,అన్నిరకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయటం లేదని మంత్రికి తెలిపారు. రైతుసేవా కేంద్రం నిబంధనల ప్రకారం మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డీఎస్పో వి.పార్వతి, ఆర్డీవో స్వాతి, సివిల్ సప్లయిస్ డీఎం పద్మజారాణి, చల్లపల్లి, మోపిదేవి తహసీల్దార్లు డి.వనజాక్షి, ఎం.శ్రీవిద్య, యువనేత మండలి వెంకట్రామ్, కార్పోరేషన్ డైరక్టర్ మండలి రాజేష్, నేతలు మోర్ల రాంబాబు, నిడమానూరి దిలీప్కుమార్, యార్లగడ్డ శ్రీనివాసరావు, మోర్ల శివ, చోడగం విమల కృష్ణ, అట్లూరి వెంకటేశ్వరరావు, కొర్రపాటి ముఖర్జీ, చంద్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## మండపాక దినేష్ నిశ్చితార్థ వేడుకల్లో టీడీపీ - జనసేన నాయకులు

**పామర్రు డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మండపాక శంకర్ బాబు కుమారుడు మండపాక దినేష్ నిశ్చితార్థం వేడుకలో పామర్రు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, చాట్ల రమేష్, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయ కులు, కార్యకర్తలు పాల్గొని నూతన కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

## ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ డైరెక్టర్‌గా నియమితులైన డాక్టర్ భుజంగ నాయక్



**పామర్రు డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలకు చెందిన డాక్టర్ భుజంగ నాయక్ ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ డైరెక్టర్ గా డాక్టర్ భుజంగ నాయక్ నియమితులైనట్లు ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని కేంద్ర కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. వీరు గతంలో నేషనల్ చీఫ్ సెక్రటరీగా పనిచేసియున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ భుజంగ నాయక్ మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంత ప్రజలకు, విద్యార్థులకు మానవ హక్కుల పైన, మన హక్కుల గురించి తెలియపరిచే విధంగా కృషి చేస్తానన్నారు. చరిత్రలో కనివిని ఎరుగని విధంగా జాతీయస్థాయిలో అదే రాష్ట్రస్థాయిలో తిరిగి మానవ హక్కుల గురించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని తెలిపారు. డాక్టర్ భుజంగ నాయక్‌కు డాక్టర్ పవన్ కళ్యాణ్ నేషనల్ ప్రెసిడెంట్, న్యాయవాది గోపికాంత్, రాష్ట్ర జిల్లా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పమిడిముక్కల మండలంలో కూడా పార్టీలకు అతీతంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీ రోడ్ల పనులను పరిశీలించిన టీడీపీ నాయకులు



**పామర్రు డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం చాగంటిపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను సచివాలయ ఇంజనీర్ శశి తో కలిసి స్థానిక తెలుగుదేశం నాయకులు పరిశీలించారు. గ్రామాల్లో నిర్మించే సిసి రోడ్ల నిర్మాణాన్ని ఆయా గ్రామస్తులే పర్యవేక్షించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం ల సూచనల మేరకు పార్టీ సీనియర్ నాయకుడు మట్ట అమ్మతబాబు తదితరులు శశితో కలిసి రోడ్ల నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో రొట్టెలు, పండ్లు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య రాజకీయ యోధుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా బుధవారం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ కార్యవర్గ సభ్యుల సహకారంతో ప్రభుత్వ వైద్యశాల లోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ సురేంద్ర నాథ్ చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మునగాల బాలకృష్ణారావు, వి శ్రీనివాసరావు, కొల్లిపర రాధాకృష్ణ, కోడూరు పవన్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాల అమలును మరింత కట్టుదిట్టం

**ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** నగరంలో ట్రాఫిక్ నియమాల అమలును మరింత కట్టుదిట్టం చేయడంలో భాగంగా, ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు గుర్తించబడింది. ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ యస్.వి. రాజశేఖర్ బాబు మార్గదర్శకత్వంలో, యూనిఫాంలు ధరించని ఆటో డ్రైవర్లపై హెచ్చరికలు జారీ చేశారు. నిబంధనల ప్రకారం, ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించడం తప్పనిసరి. దీనివల్ల ప్రయాణికులకు ఆటో డ్రైవర్లను గుర్తించడం సులభమవడమే కాకుండా, ట్రాఫిక్ క్రమశిక్షణకు తోడ్పాటు కలుగుతుంది. యూనిఫాం లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన ఆటో డ్రైవర్లకు ఈ క్రింది చర్యలు తీసుకోబడతాయి:

1. మొదటిసారి నిబంధనల ఉల్లంఘనకు సామాజిక అవగాహనతో హెచ్చరికలు ఇవ్వడం. 2. పునరావృతం అయినచో జరిమానాలు విధించడం, రవాణా అధికారులకు నివేదించడం.

యూనిఫాం ధరించడం ద్వారా ఆటో డ్రైవర్లకు గౌరవం, నైతిక బాధ్యత పెరుగుతుందని, దీనిని గౌరవించని వారిపై కఠిన చర్యలు తీసుకోగలమని తెలియచేయడమైంది. ప్రజల భద్రత,ట్రాఫిక్ శ్రేయస్సు కోసం ఈ చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలియచేస్తున్నాము.

## మైనర్ బాలికను మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** మైనర్ బాలికను నమ్మించి మాయమాటలు చెప్పి గర్భవతిని చేసిన వ్యక్తిపై బంటుమిల్లి పోలీస్ స్టేషన్లో పోక్సో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామానికి చెందిన దరిసే వెంకటేశ్వరస్వామి(23) మైనర్ బాలికతో (16)ఏడాది క్రితం పరిచయం అయింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా లోబర్చుకుని తల్లిని చేశాడు. మంగళవారం మైనర్ బాలిక ఆడపిల్లను జన్మనిచ్చింది. అయితే పెళ్లికి నిరాకరించడంతో మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు.

## ఉదారతను చాటుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**నందివాడ,మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు మండలం, వెణుతురమిల్లి గ్రామానికి చెందిన కొప్పినేని నాగభవేశ్వరి 7 సంవత్సరాలు చిన్నారికి, రెండు చెవులు వినికిడి లోపంతో బాధపడుతుందని తెలుసుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



చిన్నారి వైద్య ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 5,33,624 రూపాయలు మంజూరు చేయించి బుదవారం అందజేశారు. చిన్నారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాముకి ఏపీఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు కి నాగభవేశ్వరి తండ్రి కొప్పినేని మోహన్ రావు, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు కొడాలి రామరాజు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఏపీ జెన్కో నూతన కార్యవర్గం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఈబీ ఎస్సీ & ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఏపీ జెన్కో యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏ వి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని వివిధ విద్యుత్ కేంద్రాలకు సంబంధించిన సంఘ కార్యవర్గ సభ్యులు వచ్చి ఎన్నికల్లో పాల్గొన్నారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో జెన్కో యూనిట్ నూతన అధ్యక్షులుగా ఎన్ సిద్దయ్య, సెక్రటరీగా ఎం అమర్ నాథ్ ఎన్నికయ్యారు.అనంతరం అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు ఇటీవల పదవి విరమణ పొందిన నేపథ్యంలో వై కళ్యాణ్ కుమార్ నూతన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. కొత్తపల్లి వెంకటరమణ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

# మంచిరోజులొచ్చాయ్...

## గుంతల రోడ్లకు మరమ్మతులు
## విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన మిషన్ పాట్ హోల్‌ఫ్రీ (గుంతల రహిత ఆంధ్రప్రదేశ్) కార్యక్రమం ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. నందిగామ - చందర్లపాడు రహదారికి రూ.65లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులను స్థానిక నేతలతో కలిసి చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ మోడ్లో రాష్ట్రంలో రహదారుల మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లో కూడా రోడ్ల మరమ్మతుల పనులు మొదలు పెట్టినట్టు విప్, ఎమ్మెల్యే తంగిరాల వివరించారు. రోడ్ల మరమ్మతుల విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్ల నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే అందుకు కారణం. ఐదేళ్లుగా కొత్త రోడ్లు వేయడం అటుంచి పాత వాటి మరమ్మతులను కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో గజానికో గతుకు, పర్లాంగుకు పది గోతులు అన్న చందంగా తయారయ్యాయని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళుగా పని



చేస్తుందని, పెంచల పెంపు ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు సూపర్ సిక్స్ లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన హామీలను ప్రాధాన్యత క్రమంలో నెరవేరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్కిల్ హాబు ద్వారా వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ

**పెడన,మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారం తో బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పది, ఇంటర్, డిగ్రీ వరకు చదివి పాసైన లేదా తప్పిన అభ్యర్థులకు మూడు రకాల కోర్సులలో అనగా సెక్రటరీ, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, సీనియర్ బ్యూటీ తెరపిస్ట్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సెక్రటరీ కోర్స్ నేర్చుకున్న వారికి కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న స్టెనో గ్రఫీ ఉద్యోగపరిక్షలు రాసుకునే అవకాశం తో పాటు రాష్ట్రం లో కోర్టులు, వివిధ శాఖలో స్టెనోగ్రఫీ ఉద్యోగాలకు అర్హత లభిస్తుందని, అలాగే కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ కోర్స్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు తో పాటు వర్క్ ఫ్రం హోం ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, అత్యంత ఖరీదు గల బ్యూటీషియన్ కోర్స్ ను హాబీగా లేదా స్వయం ఉపాధి అవకాశాలు కోసం శిక్షణ పొందవచ్చని ఈ కోర్సులు అన్ని పూర్తిగా ఉచితమని తెలిపారు. మచిలీపట్నం లో త్వరలో పూర్తికానున్న పోర్ట్ నిర్మాణం ద్వారా వివిధ రంగాలలో ఏర్పడే ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి స్థానిక నిరుద్యోగ యువత ఇటువంటి ఉచిత కోర్స్ లలో శిక్షణ పూర్తి చేసి ముందే సిద్ధంగా ఉండాలని, శిక్షణ కోర్సుల యొక్క పూర్తి వివరాలు కోసం సంస్థ కో ఆర్డినేటర్ బాబు వంగ ను 9440444033 లో సంప్రదించాలని ఒక ప్రకటన లో కోరారు.

# మార్కెట్ అవుట్‌లుక్ 2025ను విడుదల చేసిన కోటక్ మ్యూచువల్ ఫండ్

**విజయవాడ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (కోటక్ మ్యూచువల్ ఫండ్) ఈరోజు మార్కెట్ ఔట్‌లుక్ 2025 నివేదికను విడుదల చేసింది. కోటక్ మ్యూచువల్ ఫండ్, భారత ఆర్థిక వ్యవస్థ, మూలధన మార్కెట్ల దిశలో స్థూల ఆర్థిక దృక్పథాన్ని పంచుకుంటూ రాబోయే సంవత్సరంలో పెట్టుబడిదారులు చూడగలిగే వివిధ పెట్టుబడి థీమ్‌లను హైలైట్ చేస్తూ నివేదికను ప్రారంభించింది. ఈ సందర్భంగా కోటక్ మహీంద్రా ఏఎంసీ మేనేజింగ్ డైరెక్టర్ నీలేష్ షా మాట్లాడుతూ 2025లో మార్కెట్‌లకు సహాయపడే ఐదు కీలక థీమ్‌లను నివేదిక హైలైట్ చేస్తుందన్నారు. మార్కెట్ దిద్దుబాట్ల సమయంలో సరసమైన ధరల వద్ద పెట్టుబడి పెట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. ఆదాయాలు, పీఎఫ్ వృద్ధికి తక్కువ అవకాశం ఉన్న మార్కెట్ వృద్ధితో, స్థిరమైన, దీర్ఘకాలిక రాబడిని లక్ష్యంగా చేసుకోవడం ముఖ్యమన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యవధిలో, స్థిర ఆదాయ పెట్టుబడులు ఇప్పుడు తక్కువ రిస్క్‌తో పోటీ రాబడిని అందిస్తాయన్నారు. పెరిగిన ప్రభుత్వ వ్యయం, బలమైన వినియోగ ధోరణులు ఆశావాదానికి ఆజ్యం పోస్తున్నప్పటికీ, ప్రైవేట్ బ్యాంకులు, ఆటో, టెలికాం, ఫార్మా, ఐటీ వంటి రంగాలలో విలువ అవకాశాలు ఉన్నాయన్నారు. రాబోయే వివాహ సీజన్ వినియోగం, ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అంచనా వేయబడిందని తెలిపారు. ఇది జాగ్రత్తగా పెట్టుబడి పెట్టడానికి మంచి సమయం అన్నారు.

**1. కాపెక్స్ సైకిల్ పునరుద్ధరణ :** భారతదేశం ప్రస్తుతం గణనీయమైన మూలధన వ్యయం (కాపెక్స్) చక్రాన్ని ఎదుర్కొంటోంది, గణనీయమైన ఆర్థిక వృద్ధిని నడపడానికి అంచనా వేయబడింది. కేంద్ర ప్రభుత్వం, జాబితా చేయబడిన కార్పొరేట్ వ్యయం పెరిగే అవకాశం ఉంది, అయితే రాష్ట్ర వ్యయం వెనుకబడి ఉంటుంది. ఈ విస్తరణ వివిధ రంగాలలో స్పష్టంగా కనిపిస్తుంది, పెరుగుతున్న ప్రాజెక్టుల సంఖ్యను ప్రతిబింబిస్తుంది, చివరిగా 2017లో చూసిన స్థాయికి చేరుకుంది. ప్రైవేట్ రంగ అంచనా వ్యయం రూ.55,122బిఎన్ వద్ద దశాబ్దాల గరిష్ట స్థాయికి చేరుకుంది.

**2. ఫైనాన్షియల్ సర్వీసుల విస్తరణ :** ఆర్థిక సేవల రంగం దాని ఉపవర్గాలలో విభిన్న పనితీరును ప్రదర్శిస్తుంది. బ్యాంకింగ్ విభాగంలో, క్రెడిట్ వృద్ధి, డిపాజిట్ వృద్ధి మధ్య తగ్గుదల అంతరం మార్జిన్‌లపై ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది. బ్యాంకులు ఆరోగ్యకరమైన రాబడి నిష్పత్తులను, మెరుగైన మూలధన సమృద్ధి స్థాయిలను ప్రదర్శించాయి, తాజా మూలధన అవసరాన్ని తగ్గించడం ద్వారా, మూలధన సమృద్ధి స్థాయిలను మెరుగుపరుస్తుంది. బ్యాంకింగ్ రంగ మదింపులు విస్తృత మార్కెట్‌కు వ్యతిరేకంగా సహేతుకమైనవి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు దీర్ఘకాలిక సగటులకు దగ్గరగా ఉంటాయి.

**3. సాంకేతికత - ఆధునిక యుగం సేవా ఆఫర్‌లు :** క్లౌడ్ సేవల్లో ఖర్చు పెరగడంతో ఐటీ సేవల వ్యయం మెరుగుపడుతుందని భావిస్తున్నారు. ఏఐ బ్లాక్‌చెయిన్, సైబర్‌సెక్యూరిటీ వంటి ఆధునిక-యుగం సేవల్లో భారతదేశం తన ఆఫర్‌లను విస్తరిస్తోంది, ప్రపంచ టెక్ ల్యాండ్‌స్కేప్‌లో తనను తాను కీలక ప్లేయర్‌గా ఉంచుకుంది. ఉత్పాదక ఏఐ యొక్క పెరుగుదల ఈ రంగానికి కీలకమైన డ్రైవర్లలో ఒకటి. ఏఐ కోసం డిమాండ్ 2022, 2027ఈ మధ్య 15 రెట్లు పెరుగుతుందని అంచనా వేయబడింది.

**4. వినియోగం, గ్రామీణ పునరుజ్జీవనం :** భారతదేశ వినియోగ రంగం కోవిడ్ తర్వాత మిశ్రమ పునరుద్ధరణను చూపింది, ప్రీమియం ఉత్పత్తుల కంటే భారీ వినియోగం వెనుకబడి ఉండటంతో, పట్టణ ప్రాంతాలు ఇప్పటివరకు గ్రామీణ వినియోగాన్ని అధిగమించాయి, అయినప్పటికీ గ్రామీణ వ్యయం ఇప్పుడు పుంజుకోవడం ప్రారంభించింది. చిన్న కుటుంబాల పెరుగుదల, 2008లో 34% నుండి 2022లో 50%కి పెరగడం, నిర్మాణాత్మకంగా వినియోగ డిమాండ్‌ను పెంచుతుందని భావిస్తున్నారు. అదనంగా, అసంఘటిత రిటైల్ నుండి వ్యవస్థీకృత రిటైల్‌కు కొనసాగుతున్న మార్పు ఈ రంగంలో వృద్ధిని నడిపించే ముఖ్యమైన అంశం.

**5. ఆరోగ్య సంరక్షణ :** తలసరి జీడీపీ పెరుగుతున్న కొద్దీ, ఆరోగ్య సంరక్షణ వ్యయం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా, జనాభా వయస్సు పెరుగుతున్న కొద్దీ వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. ఔషధాలు, వ్యాక్సిన్ల యొక్క ముఖ్యమైన తయారీదారు అయిన భారతదేశం, ఈ పెరుగుతున్న అవసరాన్ని సంతృప్తి పరచడానికి మంచి స్థితిలో ఉంది. ముఖ్యంగా కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీడీఎంఓలు)లో కంపెనీలు చైనా నుండి సరఫరా గొలుసులను తరలించడం వలన భారతదేశం ఔట్‌సోర్సింగ్‌కు అగ్ర ఎంపికగా మారుతోంది. చిన్న మాలిక్యూల్ డిస్కవరీ మార్కెట్ కూడా వేగంగా పెరుగుతోంది, ఇది పెరిగిన ఆర్ & డీ వ్యయంతో నడుస్తుంది.

మార్కెట్ స్థితిని బట్టి, స్థిర ఆదాయ ఆస్తులు మరింత ఆకర్షణీయంగా మారుతున్నాయి. రిస్క్‌ను తగ్గించడానికి, స్థిరత్వాన్ని అందించడానికి పోర్ట్‌ఫోలియోలలో కొంత భాగాన్ని స్థిర ఆదాయానికి కేటాయించవచ్చు. వడ్డీ రేట్లు ఊహించిన స్వింగ్‌లతో నిర్మాణాత్మక క్షీణతలో ఉన్నందున, ముఖ్యంగా 12 నుండి 18-నెలల హారిజోన్‌తో, దీర్ఘకాల ఉత్పత్తులపై దృష్టి పెట్టడం ద్వారా పెట్టుబడిదారులు మరింత రేటు తగ్గుదల నుండి లాభం పొందవచ్చు. నివేదిక ప్రకారం, ఆర్బీఐ ఇప్పుడు, డిసెంబర్ 2025 మధ్య రేట్లను 50-75 బీపీఎస్ తగ్గించే అవకాశం ఉంది. ఎఫ్‌వై 26కి సంబంధించి కేంద్రం, రాష్ట్రాల సంయుక్త లోటు దాదాపు 7%కి చేరుకోవచ్చని అంచనా. ఎఫ్‌వై 26లో భారతదేశ రేటింగ్ అప్‌గ్రేడ్‌కు దారితీయవచ్చు. రేటు తగ్గింపులు, బ్యాలెన్స్‌డ్ డిమాండ్-సప్లై డైనమిక్స్, అనుకూలమైన స్థూల ఆర్థిక పరిస్థితులు, సాధ్యమయ్యే రేటింగ్ అప్‌గ్రేడ్‌లు అన్నీ 10-సంవత్సరాల జి - ఎస్ఈసీ దిగుబడి తగ్గడానికి, 6.25% నుండి 6.50% పరిధిలో వర్తకం చేయడానికి కారణమవుతాయని భావిస్తున్నారు. ఇది ప్రస్తుత మార్కెట్ దృష్టాంతంలో స్థిరమైన రాబడిని కోరుకునే వారికి స్థిర ఆదాయ పెట్టుబడులను బలమైన అవకాశంగా చేస్తుంది.

# కందులపాడులో ఉచిత మెగా పశు వైద్య శిబిరం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కందులపాడు, చెగిరెడ్డి పాడు గ్రామాలలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విజయవాడ లోని సీతారాంపురం వారి ఆధ్వ ర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని కందులపాడు గ్రామ సర్పంచ్ నెల్లూరి శ్రీదేవి ప్రారంభించారు.శ్రీ పుట్టపర్తి సత్య సాయిబాబా 100వ జన్మ దినోత్సవం ను పురస్కరించుకొని ఆయా గ్రామాలలో నిర్వహించిన పశువైద్య శిబిరానికి విశేష స్పందన రైతుల నుండి లభించింది. ఈ శిబిరంలో 36 మూ గ జీ వాలకు పరీక్షలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పశువులకు కృత్రిమ గర్భాదారణ, చూడు పరీక్షలు, చ ర్మ వ్యాధులు,నట్టల నివారణ,జ్వరము, అరుగుదల,మలబద్ధకము, గర్భకోశ వ్యాధులు వచ్చిన పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా రైతులకు మందులను పంపిణీ చేశారు. అంతేగాక రైతులకు కూడా పశు వుల అభివృద్ధిపై పలు విషయాలపై అవగాహన కల్పించారు. తగిన సమయంలో మందులు వాడాలని పశువైద్యాధికారులు సూచించారు.అలాగే పెంపుడు కోళ్లకు వచ్చే సీజనల్ వ్యాధులపై వారు పెంపకం దారులకు సలహాలు,సూచనలు ఇచ్చారు. గత నాలుగు సంవత్సరాల నుండి చేగిరెడ్డి పాడు గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి సేవా సంస్థలు చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశువైద్య డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెల్లి (నందిగామ),అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి హరిహరన్, మైలవరం పశువైద్యాధికారి జి.విజయ మోహన్,డాక్టర్ పి ఎన్ వి మురళి కృష్ణారెడ్డి, డాక్టర్ శైలజ, శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా ప్రెసి డెంట్ బివిఎస్ టి సాయి,దత్తత గ్రామాల ఇన్చార్జి టీజేఆర్ గుప్తా, సేవాదళ్ ఇంచార్జ్ ఎన్ తులసీరామ్, మాజీ సర్పంచ్ ఆలూరి రాజబాబు,సాయి భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ కేసులలో నిందితులు అరెస్ట్



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, డీసీపీ కే.తిరుమలేశ్వర రెడ్డి, క్రైమ్స్ ఏడీసీపీ ఎం. రాజా రావు, పర్య వేక్షణలో, క్రైమ్స్ ఏ.సి.పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్, ఎస్ వి వి లక్ష్మి నారాయణ, భవానీపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.ఉమామహేశ్వర రావు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందా లుగా ఏర్పడి మోటార్ సైకిల్ దొంగతనాలు చేసే అనుమానితుల కదలికల పై పూర్తి నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సిసిఎస్ బృందానికి రాబడిన సమాచారం మేరకు లా అండ్ ఆర్డర్ భవానీపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది సహకారంతో ఈ నెల 4న సాయంత్రం 6 గంటకు, కబేళా సెంటర్లో వెహికల్ చెకింగ్ చేస్తుండగా అటుగా బండి పై ఇద్దరు వ్యక్తులు పోలీసుల వారిని గమనించి బండి వెనుకకు తిప్పుకొని పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులోనికి తీసుకుని విచారించారు. విచారణలో నిందుతులు కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన దోల వన్ సాయి తేజ అలియాజ్ బబ్లు (25), వంగ కిషోర్ (19) అని తేలింది, వీరు పాత నేరస్తు డు, వీరి పై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా లో దొంగతనం కేసులు కలవు, పలు మార్లు జైలు కు వెళ్లి వచ్చారు, వీరిద్దరూ గంజాయి త్రాగడం, మద్యం సేవించడం చెడు వ్యసనాలకు బానిస అయ్యారు. ఈ క్రమం లో వీరు భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధి లో రెండు మోటార్ సైకిల్స్ (ఏపీ16బీవై1485, ఏపీ16ఎఫ్ఎల్2205), 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్ (ఏపీ16బీఏ 6100), సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్ (ఏపీ16డీఎఫ్ 9435), కృష్ణా జిల్లా గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్ (ఏపీ16డీఎం 1499), గుంటూరు జిల్లా, మంగళగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటారు సైకిల్ (ఏపీ07సిఎల్ 2274), పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఐఫోన్ 14 ప్రో మాక్స్ని దొంగతనం చేశారు. వీరి వద్ద నుంచి పై ఆరు మోటార్ సైకిల్స్ ని ఒక సెల్ ఫోన్ ని స్వాధీన పరుచుకొని అరెస్ట్ చేశారు.

# ఎన్.టి.ఆర్. జిల్లా నగరంలో విస్తృతంగా వాహన తనిఖీలు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఎన్. టి. ఆర్.జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఆయా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కలిసి నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో వివిధ అసాంఘిక కార్యకలాపాలా నివారణకు విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీ నిర్వహించారు. పోలీస్ అధికారులు వారి సిబ్బందితో కలిసి నగరం లోని వివిధ ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీ నిర్వహించి చట్ట వ్యతిరేకంగా మద్యం, గంజాయి, నిషేధిత గుట్కా రవాణా, అక్రమ నగదు, ఇతర వస్తువులను రవాణా నియంత్రించడం, అనుమానిత ప్రదేశములపై నిఘా పటిష్టం చేయడంతోపాటు విరివిగా ఆయా ప్రదేశాలను తనిఖీ చేశారు. బుధవారం ఆకస్మిక వాహన తనిఖీలలో ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న యావన్మంది లా & ఆర్డర్, ట్రాఫిక్ అధికారులు, సిబ్బందితో కలిసి 45 బృందాలుగా ఏర్పడి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలను సంబంధిత డిప్యూటి పోలీస్ కమీషనర్లు / అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ల పర్యవేక్షణలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ వాహన తనిఖీలలో మొత్తం 2845 వాహనాలను తనిఖీ చేయగా వాటిల్లో సరైన రికార్డ్స్, నెంబర్ పెట్లు లేని 525 వాహనాలను స్వాదీనం చేసుకుని సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా సదరు తనిఖీలలో హెల్మెట్ పెట్టని వారిని, సీటు బెల్టు పెట్టని వారిని, ట్రిపుల్ రైడింగ్ చేసే వారిని, రాష్ డ్రైవింగ్ చేసేవారిని, రిపీటెడ్ చలానాలు గల వాహనాలను గుర్తించి (ట్రాఫిక్ నిభందనలు ఉల్లంఘించిన వాహనదారులకు) రూ.11,800/- రూపాయలను జరిమానాగా విధించడం జరిగింది. సీజ్ చేసిన వాహనాల యొక్క ఇంజన్, చాయిస్ నెంబర్లను తనిఖీ చేసిన అనంతరం సరైన రికార్డ్స్ లేని వాహనాలకు జరిమానా విధించడం జరుగుతుంది. ఇకపై మోటార్ సైకిల్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనిపక్షంలో సదరు వాహనదారులకు జరిమానా విధించడంతోపాటు వాహనాలను కూడా సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల పదవ తారీఖు నుండి సరైన రికార్డ్స్ లేని, ఇన్సురెన్స్ లేని ఆటోలను కూడా మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు..





## టీడీపీ సభ్యత్వం కార్యకర్తలకు కొండంత అండ..

**కోదూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల భరోసా కోసం 100 రూపాయలుతో 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్న ఏకైక పార్టీ అని మండల అధ్యక్షులు బందే శ్రీనివాసరావు అన్నారు. ప్రతి కార్యకర్త తప్పనిసరిగా ఈ సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. బుధవారం కోదూరు 4 వ వార్డులో బీసీ నాయకులు పిల్లి మల్లికార్జున రావు, కాగిత ప్రసాద్ ల ఆధ్వర్యంలోను ఇరాలి గ్రామంలో బూత్ కన్వీనర్ గంజాల సుందర్రావు ల ఆధ్వర్యంలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాలలో బందే పాల్గొని 100 రూపాయలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి మల్లికార్జున రావు, మేడా శివాజీ, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, అప్పికట్ల రవీంద్రబాబు, దావు మళ్లీ, కాగిత ప్రసాద్, తాత పోతురాజు, మహమ్మద్ ఇమ్రాన్, బందే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



**కంచికచర్ల డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** స్థానిక ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై బి.రాజు హెచ్చరించారు.బుధవారం కంచికచర్ల ప్రధాన రహదారి, జుజ్జూరు రోడ్ లో ట్రాఫిక్ పై దృష్టి సారించారు.వాహనాలను అడ్డదిడ్డంగా నిలుపుదల చేసిన వారిని సున్నితంగా మందలించారు. రోడ్డుపక్క వ్యాపారా లు చేసుకునే వారు ద్విచక్ర వాహనదారులను సక్రమ పద్ధతిలో నిలుపుదల చేసుకునేలా సూచించాలని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు ఆటోలు రోడ్డు పక్కకి ఆపి సొంత పనులు ఏమైనా ఉంటే చూసుకోవాలని, అలా కాగానే అడ్డగడ్డులుగా రోడ్లపై వాహనాలను నిలిపితే చర్యలు తప్పవని అన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేసినట్లయితే జరిమానా తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.







# వందేళ్ళ చరిత్రకు నిలువుటద్దం

### శ్రీ గంగా పర్వత వర్ధనీ సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయం

**ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు**

(మొదటిపేజీ తరువాయి)



ఆలయ ధర్మకర్త ఆదూరి హరి నారాయణ, ప్రధాన అర్చకులు కొల్లిపర శివ ప్రసాద్



బాపట్ల లలితత్రిపుర సుందరీ పీఠం అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఆదూరి హరినారాయణ రూ. 10116ల అందజేశారు.

దేవాలయం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. బాపట్ల ఎస్.ఎన్.పి. అగ్రహారంలో 100 ఏళ్ళ క్రితం శివ లింగ ప్రతిష్ఠ జరిగింది. అప్పటి పెద్దలు కీ.శే. పొన్నాడ లక్ష్మీ నారాయణ శర్మ, యోగిని సుబ్బాయమ్మ, ఆదూరి రాధాక్రిష్ణ మూర్తి, ఆదూరి నరసింహారావు, బ్రహ్మాండం వెంకట రత్నం, భట్టిప్రోలు సూర్య ప్రకాశరావు, చిల్లంకూరి అయ్యప్ప, చిల్లర నీలకంఠ రావు, మొదుగు పేరయ్య తదితర మహానుభావులు విగ్రహ ప్రతిష్ట చేశారు. దశలవారీగా ఈ దేవాలయం అభివృద్ధి చెందుతోంది. 2016 వ సంవత్సరములో సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో ఆలయం పూర్తిగా నూతన శోభతో రూపురేకలు మారిపోయాయి. శతవర్ష ప్రతిష్ట మహోత్సవము శ్రీ క్రోధి నామ సంవత్సరము కార్తీక పౌర్ణమి రోజున అనగా గత నెల 15 వ తేదీన స్వామి వారి వంద సంవత్సరాల పుట్టిన రోజు నిర్వహించారు. ప్రతి నెలా విశేష కార్యక్రమాలను 15ь11ь2025 వరకు కొనసాగించాలని నిర్ణయించినట్లు ఆలయ ధర్మకర్త ఆదూరి హరి నారాయణ తెలిపారు. సహస్ర కలశాభిషేకము, దేవతా మూర్తులకు కళ్యాణ మహోత్సవములు, లక్ష బిల్వార్చనలు, వివిధ దేవతలకు హోమములు, శ్రీ చక్రార్చన, మహా లింగార్చన తదితర కార్యక్రమాలు ఐదు రోజులపాటు నిర్వహించాలని సంకల్పించినట్లు ధర్మకర్త ఆదూరి హరి నారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు కొల్లిపర శివ ప్రసాద రావు వివరించారు. సహాయ అర్చకులు గూడూరి చిట్టిబాబు స్వామి వారి అభిషేకములు, పూజలలో తన సహకారం అందిస్తున్నారు. ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్.ఆంజనేయులు సేవా కార్యక్రమాలు తాను ప్రాథమిక విద్య ఉన్నత విద్య అభ్యసించిన బాపట్ల ఎస్.ఎన్.పి. అగ్రహారం రెండవ వీధిలో ఉన్న శ్రీ గంగా పర్వత వర్ధనీ సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి ఆలయం అభివృద్ధికి ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు తనవంతు సహకారం అందించారు. ఈ దేవాలయంలో భక్తులకు సిమెంటు బల్లలు, కుర్చీలు, భారీ ప్రసాద వితరణకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. తాను చదువుకున్న గ్రామంలో కూడా తన పాత్ర వుండాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా తన బాల్య మిత్రులు పావులూరి తాండవ కృష్ణ, హనుమంతు, సంజీవ, అందుకులపాటి శేషు, బృందావనం వరద రాజులు తదితరులను మరచిపోకుండా తరచూ వారితో చిన్ననాటి అనుభూతులు పంచుకుంటారు ! అంతే కాకుండా దివంగత చిన్ననాటి మిత్రులు దర్భా క్రిష్ణ గంగాధర్, దుర్గా ప్రసాద్ (బాబు) అనువారి పేర్లు కూడా కుర్చీలపైన వ్రాయించి చిన్ననాటి మిత్రులను సహితం మరచిపోని ఆయన వ్యక్తిత్వం కలిగిన వారు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు.

## పుష్ప -2 విజయవంతం కావాలని కల్పలతకు ఆశీస్సులు అందించిన పండితులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం 5 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా 12500 సినిమా థియేటర్లలో విడుదల కానున్న పుష్ప - 2 సినిమా విజయవంతం కావాలని అల్లు అర్జున్ తల్లిగా నటించిన గార్లపాటి కల్పలత కు అర్చకులు ఆశీస్సులు అందచేశారు. బుధవారం ఆమె నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయానికి వచ్చారు. కార్తీక మాసంలో ఆంజనేయ స్వామి మాల ధారణలో వున్న పుష్ప లత ఈనెల 16 వ తేదీన కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు ఆంజనేయస్వామి వారి ఆలయానికి వెళ్ళి మాల విసర్జన చేయనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను సినిమా రంగానికి వస్తానని కలగనలేదన్నారు. అనుకోనివిధంగా 15 సీరియల్స్, దాదాపు 50 చలన చిత్రాలలో నటించానని వెల్లడించారు. మాల విసర్జన చేసేవరకు తాను ఎటువంటి ఇతర విషయాలు మాట్లాడనని చెప్పారు. అప్పటివరకు ప్రశాంతమైన మనస్సుతో తాను చేపట్టిన కార్యక్రమం పూర్తిచేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈనెల 16 వ తేదీ తరువాత షూటింగ్స్ లో పాల్గొంటానన్నారు. తన మనసులో మాటను వెల్లడిస్తూ ప్రముఖ హీరో ఎన్.టి. ఆర్.తో నటించాలని ఉందని చెప్పారు. ఆంజనేయ స్వామి మాల విసర్జన లోపుగా కొన్ని ఆంజనేయ స్వామి దేవాలయాలకు వెళ్లనున్నట్లు ఆమె తెలిపారు. తాను నటించిన విజయవంతం కావాలని ఆశీస్సులు అందచేసిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కల్పలత నటించిన సినిమాలు,సినిమా నటి గార్లపాటి కల్పలత జనవరి 19 వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని మణుగూరు భద్రాద్రి కొత్తగూడెం. 2017 ఆమె ప్రముఖ హీరో అల్లు అర్జున్ తల్లిగా నటించారు. మూవీలో ఆమె పేరు " పార్వతమ్మ" 2023 లో డెవిల్, బాహుబలి, వకీల్ సాబ్, ఎక్స్‌ప్రెస్ రాజ, నేనే రాజు నేనే మంత్రి, మరియూ భాగమతి, వివాహ భోజనం, గల్లీ రౌడీ తదితర చిత్రాలతో పాటు మొత్తం 50 సీమాలలో నటించింది. అలాగే 15 టీ.వి. సీరియల్స్ లో నటించింది. పుష్ప - 2 సినిమా కూడా హిట్ కొట్టాలని అల్లూ అర్జున్ అభిమానులు కోరుకుంటున్నారు.

# ఘనంగా ఇరుముడి మహోత్సవం



**నందిగామ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** మండల పూజకు వెళ్లే అయ్యప్ప భక్తులు కార్తీకంలోనూ, మకర విలక్కుకు వెళ్లే వారు మార్గశిరంలోనూ దీక్షను మొదలుపెడతారు. 41 రోజుల పాటు ఎంతో కఠిన నియమాలతో దీక్ష చేస్తారు.బుధవారం స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో నందిగామ

### శబరిమలకు బయలుదేరిన అయ్యప్పలు

### నారికేళ (18వ పడి) స్వామిగా బి.హెచ్. సింగ్

పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, 11వ వార్డు ఇంచార్జ్ కొప్పాకుల(ఏవన్) శ్రీనివాసరావు స్వామి తో పాటు మరికొందరి స్వాముల ఇరుముడి మహోత్సవం ఘనంగా జరిగింది. బి.హెచ్ సింగ్ స్వామి 18వ (సారి దీక్ష) పడి కొబ్బరి చెట్టు తీసుకుని ఇరుముడి కట్టి శబరిమల యాత్రకు పయనమయ్యారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వ్యక్తిగత కార్యదర్శి వీరబాబు సింగ్, కేడీసిసి బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ తునికిపాటి రాములు కూడా ఈ యాత్రకు వెళ్ళారు.41 రోజుల పాటు ఎంతో కఠిన నియమాలతో దీక్ష చేస్తారు. దీక్ష ప్రారంభించిన రోజు నుంచి స్వామి శరణు వేడుతూ నియమ నిష్ఠలతో పూర్తిచేసి ఇరుముడి ధరించి శబరిమలై చేరుకుంటారు. కొందరు స్వాములు దీక్ష మొదలుపెట్టిన రోజు నుంచి 41 రోజుల పాటు పాదయాత్ర చేసి స్వామి దర్శనం చేసుకుంటారు. అయ్యప్ప దీక్ష తీసుకున్న వారికి సంకల్పాలు, కోరికలు నెరవేరుతాయని ప్రగాఢ నమ్మకం అని స్వాములు అన్నారు.

## నాటక అకాడమీ చైర్మన్ గోపాలకృష్ణను సత్కారం





**పామర్రు డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గుమ్మడి గోపాలకృష్ణను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అభినందించి సత్కరించారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం మేడూరు గ్రామానికి చెందిన గోపాలకృష్ణ రెండవ సారి నాటక అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం హర్షణీయమని కుమార్ రాజా పేర్కొన్నారు. తమ నియోజకవర్గంలో సాంస్కృతిక, కళా రంగాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అటువంటి నియోజకవర్గంలోని గోపాలకృష్ణను నాటక అకాడమీ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని గోపాలకృష్ణని అభినందించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొని గోపాలకృష్ణతో ప్రమాణ స్వీకారం చేయించిన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, పార్టీ నాయకుడు తుమ్మల దశరథ జనార్ధన్ తదితరులకు కూడా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## డీజీపీకి డైరీ అందజేసిన జర్నలిస్టు సంఘ నాయకులు



**నందిగామ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని,అసాంఘిక శక్తులను ఉపేక్షించబోమని, పోలీసుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ సిహెచ్ ద్వారకతిరుమలరావు స్పష్టం చేశారు.మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో డీజీపీ ద్వారకతిరుమలరావు ని మర్యాద పూర్వకంగా కలిసి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం,2025 క్యాలెండర్, స్వామివారి 2025 నూతన డైరీ ని ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పఠాన్ మీరాహుస్సేన్ ఖాన్,జర్నలిస్టు సంఘ నాయకులు పంగులూరి వెంకట్రావు చౌదరి,పఠాన్ సైదాఖాన్, అన్నవరపు చంద్రశేఖర్ తదితరులు అందజేశారు.ఈ సందర్భంగా డిజిపి ద్వారకాతిరుమరావు మాట్లాడుతూ పోలీసులు ప్రజారక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని,ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా రాష్ట్రంలో పోలీసు నిఘా ఉందని తెలిపారు,ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అన్ లైన్ మోసాలు అనేక పద్ధతుల్లో జరుగుతున్నాయని వీటిపై నిరంతరం అవగాహన కలిగి ఉండాలని డిజిపి అన్నారు.అనంతరం జర్నలిస్ట్ సంఘ జాతీయ నాయకులు మీరాహుస్సేన్ ఖాన్ డిజిపితో మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేకంగా శ్రద్ద చూపాలని కోరారు. జర్నలిస్టులకు మంచి జరిగే విధంగా కృషి చేస్తామని డిజిపి హామీ ఇచ్చారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999